రాగం :
తాళం :
గానం :

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి
సంగీతం : కె. రామాచారి

# 82. తరలి

ప ॥ తరలి రావమ్మా! తరలి రావమ్మా!
గౌతమీ, మంజీర, ఓ నాగావళీ, ఓ వంశధారా,
తుంగభద్ర, పినాకినీ, ఉత్తుంగ భంగా కృష్ణవేణీ!
తరలి రావమ్మా! ॥ తరలి ॥

చ ॥ 1 నురుగలా ముత్యాల చెరగుల తరగ మడతల పావడాతో
తురిమి సిగలో రెల్లు పూమంజరులు ఝురులౌ సోయగముతో
తరలి రావమ్మా! ॥ తరలి ॥

చ ॥ 2 అవలి దరి ఎలమావి తోపులు ఇవలి దరి వరిచేల కోపులు
అవల ఈవల చూచుచు, తల లూచుచు రాయంచ నడకల
తరలి రావమ్మా! ॥ తరలి ॥